


2లో






## ఓటరు మహాశయా..
# ఆలోచించి ఓటెయ్

- 'మనీ'కో.. మద్యానికో.. విలువైన ఓటును అమ్ముకోకు
- ఓటు విలువ 'నోటు' కాదు నీ ప్రాంత భవిష్యత్తు
- ప్రలోభాలకు ఆశ పడ్డావో.. అయిదేళ్లు ప్రశ్నించే హక్కు కోల్పోయినట్లే
- నీ ఒక్క ఓటూ విలువైనదే.. ఓటు వేయడం మరవకు
- బాధ్యతగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి ప్రాంత భవిష్యత్తుకై ఓటెయ్
- నిజాయితీగా ఓటు వేసి ఐదేళ్లు నిగ్గదీసి అడుగు

రంగురంగుల రాజకీయ పార్టీలు ఎలక్షన్లు వచ్చాయంటే చాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో, అలవి కానీ హామీలు ఇస్తూ, ఒకరిని మించి ఒకరు సాధ్యాసాధ్యాలు ఎరుగని వాగ్దానాలు చేస్తూ, ఓట్లు వేయించుకొని కోట్లు దండుకుంటారు. ఐదు సంవత్సరాలకు ఓ మారు వచ్చే ఓట్ల పండగను ఓ యజ్ఞం లా చేయాల్సింది పోయి సంతలో జీవాలకు వెలకట్టినట్లు ఓటుకు నోటుతో వెలగడుతూ ఓటరు భవిష్యత్తును నాయకులు కొనుగోలు చేస్తున్నరు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో విలువైనది. ఓ ఓటరన్నా నీ భవిష్యత్తూ, నీ ప్రాంత భవిష్యత్తునూ నిర్ణయించే అధికారం నీదే. అమూల్యమైన నీ ఓటును మనీ కో.. మద్యానికో.. అమ్ముకుని వచ్చే ఐదేళ్ల కాలానికి ప్రశ్నించే హక్కును కోల్పోవద్దు. ఓ! ఓటరు మహాశయా బాగా ఆలోచించి ఓటు వెయ్..






# మున్సి 'పోల్స్' కు సర్వం సిద్ధం

-అందోల్-జోగిపేట మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పోలింగ్ కు పూర్తయిన ఏర్పాట్లు









# పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

- చెక్ లిస్ట్ ప్రకారం అన్ని చూసుకోండి
- పోలింగ్ సిబ్బంది కి ఎలాంటి ఇబ్బంది కలగకూడదు
- ఏర్పాట్లు బాగుండాలి
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

2లో

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సందర్శించారు.

ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించు కోవాలని కలెక్టర్ హితవు పలికారు.





## సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక విద్యార్థినిలు

### ఉపాధ్యాయుడు సుధాకర్.

కల్హ్ ర్. 10.ఫిబ్రవరి. ప్రజా జ్యోతి... సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హర్ లోని కృష్ణాపూర్ పాటశాలకు చెందిన బాలికలు కబడ్డీ పోటిల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి 10వ తరగతికి చెండిన జన్ముల వర్ష,9వ తరగతికి చెందిన. డి. ముస్కాన్ ఎంపికయ్యరు.మరియు ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి 9వ తరగతికి చెందిన చాకలి హరిత, చాకలి సౌమ్య రాష్ట్రానికి ఎంపీకయ్యారు ఫిబ్రవరి నేల 20 నుండి 23 వరకు హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు వ్యాయామ ఉపాధ్యాయుడు. రాములు. ని విద్యార్థులను పాటశాల ప్రధానోపాధ్యాయుఎలు సుధాకర్. మరియు. ఉపాధ్యాయ బృందం అభినందనలు తేలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో సబ్సిడీ

కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి10 కౌడిపల్లి మండలంలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలు అందించనున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ పథకం కింద కల్టివేటర్లు 5, రోటవేటర్లు 4, పవర్ టిల్లర్ 1 అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీ మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తుకు అప్లికేషన్ ఫారం, పట్టా పాస్‌బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సీ (వ్యవసాయ ప్రయోజనాలకు), పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, డీడీ తదితర పత్రాలు అవసరమని తెలిపారు. వివరాలకు సంబంధిత క్లస్టర్ ఏఈఓలను లేదా కౌడిపల్లి మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# ఓటరు మహాశయా.. ఆలోచించి ఓటెయ్

**అందోలు, ఫిబ్రవరి10, (ప్రజాజ్యోతి):** నీ ప్రాంత అభివృద్ధికి ఓటేయ్.. నీ పిల్లల భవిష్యత్తును చక్కదిద్దే నాయకునికే ఓటెయ్.. పిలిస్తే పలికే నాయకునికి ఓటేయ్.. నువ్వు కష్టాల్లో ఉంటే నీ దగ్గరికే వచ్చే నాయకునికే ఓటేయ్.. నువ్వు పిలిచినా పలకని నాయకున్ని పాతాళానికి పాతరెయ్.. నీ పనిలో పనికి రాని వారిని అధికారానికి దూరం చెయ్. ధన బలం జన బలం కాదు నాయకునికి ప్రజాబలం కావాలి. నీ ఓటు విలువ నోట్లతో వెల కట్టేది కాదు. నీ ప్రాంత అభివృద్ధిని కాంక్షించే ఆయుధం. ఓటు అనే ఆయుధం సరిగా వాడడం తెలియకపోతే భవిష్యత్తు అనే శరీరానికి గాయం అవుతుంది. రాజకీయ నాయకులు ఎరగా వేసే ప్రలోభాలకు ఆశపడి 'ఓటు'ను నోటుకో, మద్యానికో అమ్ముకుంటే వచ్చే ఐదేళ్ల కాలానికి ప్రశ్నించే నీ హక్కును వదులుకున్నట్లే అవుతుంది. పైసలు తీసుకొని ఓట్లు వేస్తే పనిబడి నాయకుని దగ్గరికి పోతే విలువ ఉండదు. పైగా నీ పనులు చేసి పెట్టడానికి పైసలు ఖర్చు అయితవి అంటడు. ఆలోచించు బాధ్యతగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి నీ ప్రాంత భవిష్యత్తుకై ఓటేయ్. ఒక్క ఓటే కదా నేను వేయకపోతే ఏమవుతుంది అనే ఆలోచనతో నీవు ఓటుకు దూరంగా ఉంటే ఆ ఒక్క ఓటుతోనే అన్యాయాన్ని ప్రోత్సహించేవారు ఎన్నికవుతారు. ప్రతి పనిలో అవినీతి పెరిగి నీ ప్రాంత భవిష్యత్తు అంధకారమవుతుంది. నిజాయితీగా ఓటు వేస్తే అభివృద్ధి విషయంలో ప్రజావసరాలపై ప్రశ్నిస్తూ పనులు చేయాలంటూ నాయకులను నిగ్గదీసి అడగవచ్చు.

**ఓటర్ షూటర్ అయిన వేల**

నాయకుల భవిష్యత్తును నిర్ణయించే 'ఓటర్' నేడు 'షూటర్' అయ్యిండు. ఎవరు కుర్చీలో ఉండాలో.. ఎవరు దిగి పోవాలో తేల్చే న్యాయ నిర్ణేత ఓటరే. నాయకుల మంచి చెడులను లెక్కిస్తూ తమ భవిష్యత్తుకు భరోసాగా నిలిచే నాయకున్ని ఎన్నుకునేందుకు ఓటరన్న కంకణ బద్ధుడై కదిలిండు. ఎవరిని నిలబెట్టాలో ఎవరిని పడగొట్టాలో నిర్ణయించేందుకు ఓటర్ అన్న షూటర్ అయ్యిండు. మరికొన్ని గంటల్లో తన నిర్ణయాన్ని బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేయనున్నాడు ఓటరన్న.

**నేడు ఉ7గం.ల నుండి సా.5గం.ల వరకు పోలింగ్**

మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ లో పొందుపరిచిన విధంగా మంగళవారం ఉదయం ఏడు గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనుంది. సాయంత్రం 5 తర్వాత పోలింగ్ స్టేషన్లోకి ఎవరిని అనుమతించరు. అయితే అప్పటికే క్యూలైన్లో నిలబడి వేచి ఉన్న ఓటర్ల కోసం మాత్రం ఎంత ఆలస్యం అయినా వారు ఓటు వేసే వరకు పోలింగ్ కొనసాగుతుంది. కాగా ఓటర్లెవరు నిర్లక్ష్యం చేయకుండా పోలింగ్ కేంద్రానికి త్వరగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అందోల్-జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# పోలింగ్ ప్రశాంతంగా జరగాలి

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) పిబ్రవరి 10: మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మంగళవారం సందర్శించారు.




ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించు కోవాలని కలెక్టర్ హితవు పలికారు.సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు.స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్ళను సైతం పరిశీలించిన కలెక్టర్, సీ.సీ టీవీలు ఏర్పాటు చేయాలని, ఒక్క సెకను కూడా విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగు లకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉండాలన్నారు. సదుపా యాల కల్పన విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. మెదక్ ఆర్డీవో రమాదేవి , తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సి 'పోల్స్' కు సర్వం సిద్ధం

## -అందోల్-జోగిపేట మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో పోలింగ్ కు పూర్తయిన ఏర్పాట్లు

అందోలు, ఫిబ్రవరి10, (ప్రజాజ్యోతి):అందోలు-నియోజకవర్గ పరిధిలోని ఏకైక మున్సిపాలిటీ అందోల్-జోగిపేట మున్సిపాలిటీలో పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేసారు. బుధవారం పోలింగ్ కేంద్రాల వద్ద జరిగే పోలింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. తెలంగాణ సమాజం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రాంత ఓటర్లు మరికొన్ని గంటల్లో 'ప్రజా ప్రభుత్వ' పాలన తీరుపై తమ తీర్పును బ్యాలెట్ బాక్స్ లో నిక్షిప్తం చేయనున్నారు. కాగా మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా అందోల్ నియోజకవర్గ పరిధిలోని అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డుల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆ పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఎన్నికల సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద మంగళవారం వార్డుల వారీగా రిటర్నింగ్ అధికారులకు పంపిణీ చేశారు. 20 వార్డుల్లో బుధవారం పోలింగ్ జరగనుండగా అత్యధికంగా 14 వ వార్డులో 6 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా, 13వ వార్డు నుండి 5 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే నాలుగు(8,10,17,18) వార్డుల్లో కేవలం ఇద్దరు అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొని ఉంది. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రధాన పోటీదారులుగా ఉన్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నుండి అన్ని వార్డుల్లో అభ్యర్థులు పోటీలో ఉండగా, బిజెపి పార్టీ 14 వార్డుల్లో తమ అభ్యర్థులను పోటీలో దింపింది. మరో 6 వార్డుల్లో పోటీ చేయడం లేదు. పుర ఓటర్ల తీర్పు కోసం పరిసర ప్రాంత ప్రజలు సైతం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారు. నేడు పోలింగ్ జరుగనుండగా, 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలి

## - రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్.



**సదాశివపేట ఫిబ్రవరి 10 ప్రజాజ్యోతి:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ ప్రజాజ్యోతితో మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థులను ప్రజలందరూ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, పేదలు, నిరుద్యోగ యువత హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీ తెలంగాణ రాజ్యాధికార పార్టీ. డబ్బు, మద్యం, బెదిరింపులతో జరిగే రాజకీయాలకు ముగింపు పలకాలంటే ప్రజలు చైతన్యంగా ఆలోచించాలి అని అన్నారు. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో పోటీ చేస్తున్న మా పార్టీ అభ్యర్థులకు ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, ప్రజల పాలనకు బాట వేయాలి అని రమేష్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## ఆత్మగౌరవ సభను విజయవంతం చేద్దాం

### తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వీరప్ప గారి రమేష్ గౌడ్



హవెలిఘనపూర్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:హైదరాబాద్ బాల్ లింగంపల్లి లో ఈనెల 12వ తేదీన తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు వీరప్పరి రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభలో ఉద్యమకారుల మేధావులు కళాకారులు పాల్గొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధనకు ప్రాణాలు ప్రాణంగా పెట్టి తలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మ గౌరవాన్ని సగర్వంగా చాటి చెప్పేందుకు ఉద్యమ సంఘాల తో కలిసి తెలంగాణ జాగృతి సన్నదమైంది ఉద్యమకారుడు తెలంగాణ అసలైన అస్తిత్వం అన్నారు ఈ నెల 12వ తేదీన జరిగే ఉద్యమకారుల సభకు మేధావులు కుల సంఘాలు అన్ని వర్గాల ఉద్యమకారులు ప్రజలు పాల్గొనిఅధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఇరువర్గ రాజకీయాల నడుమ నలిగిన హస్తాలుపూర్ గ్రామ ప్రజలు





**పేదల గృహాలపై రాజకీయ కక్షలు తగదంటూ గ్రామస్తుల ఆవేదన**

**ఇందిరమ్మ ఇళ్ల ఇసుక కోసం రోడ్డెక్కిన లబ్ధిదారులు లి వెల్దుర్తి--తూప్రాన్ ప్రధాన రహదారిపై ఉధృత ఆందోళన**

**తహసిల్దార్ హామీతో ముగిసిన నిరసన**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10**
వెల్దుర్తి మండలం హస్తాలుపూర్ గ్రామంలో ఇరువర్గ రాజకీయ విభేదాల కారణంగా సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరా రాజకీయాల మధ్య చిక్కుకొని నిలిచి పోవడంతో, గత కొన్ని రోజులుగా లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ లాభనష్టాల కోసం సాగుతున్న విభేదాల బారిన పడి, పేదల గృహ నిర్మాణాలు అర్థాంతరంగా నిలిచి పోయాయన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. గ్రామంలో ఇరువర్గ రాజకీయ నాయకుల విభేదాలు సామాన్య ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. రాజకీయ ఆధిపత్య పోరు మధ్యలో పేదల ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరా నిలిచిపోవడంతో, లబ్ధిదారులు మేము నలిగిపోతున్నాం, మమ్మల్ని కాపాడండి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో సాగుతున్న రాజకీయ లాభ నష్టాల ఆటలో పేదల ఇళ్లు బలయ్యాయన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న విభేదాల కారణంగా ప్రభుత్వ పథకాలు అర్థాంతరంగా నిలిచిపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. "మీ రాజకీయాలకు మా ఇళ్లతో ఏంటి సంబంధం? మీ గొడవల వల్ల మా పిల్లల తలదాచుకునే గూడు ఎందుకు ఆగిపోవాలి?" అంటూ గ్రామస్తులు నాయకులను నిలదీస్తున్నారు. ఈ పరిస్థితిని నిరసి స్తూ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మంగళ వారం ఉదయం వెల్దుర్తి--తూప్రాన్ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు రోడ్డుపై నుంచి కదలబోమని స్పష్టం చేయడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఫలితంగా ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సమాచారం అందగానే వెల్దుర్తి తహసిల్దార్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని లబ్ధిదారులతో చర్చలు జరిపారు. గ్రామ పరిధిలోని ఇసుకను అనుమతులతో ఇతర గ్రామాలకు తరలిస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో, అనుమతులతో కూడిన ఇసుక ట్రాక్టర్లను తమ సిబ్బంది పర్యవేక్షణలో నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు తరలిస్తున్నట్లు తెలిపారు. అలాగే రోజువారీ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఇసుక అనుమతులు మంజూరు చేసి, నిరంతరంగా ఇసుక సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. తహసిల్దార్ హామీతో లబ్ధిదారులు తమ ఆందోళనను విరమించారు. ఆర్ఐ నర్సింగ్ యాదవ్, మాజీ సర్పంచ్ పాండురంగాచారి, గ్రామస్తులు విష్ణు, లక్ష్మీనారాయణ, సాయిరాం, నరసింహులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ చేయూత

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:** శివ్వంపేట మండలంలోని పెద్దగొట్టి ముక్కుల, చిన్నగొట్టి ముక్కుల, గోమారం గ్రామాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు మరియు కేజీబీవీ శివ్వంపేట పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. మండల విద్యాధికారి బుచ్చా నాయక్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్,ఏఎస్ఓ చరణ్ కుమార్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.పదవ తరగతిలో అధిక మార్కులు సాధించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి.**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఫిర్యాదు**

మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి (ఫిబ్రవరి 10:మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.మెదక్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులపై జరిగిన దాడుల నేపథ్యంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులతో కలసి పద్మ దేవేందర్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా అడిషనల్ కలెక్టర్ నాగేష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే అనుచరులు అర్ధరాత్రి హంగామా సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసారన్నారు. స్థానికేతరులైన మల్కాజ్గిరి నుంచి వచ్చిన గుండాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలపై దాడులకు దిగి అకారణంగా దాడులకు పాల్పడ్డారని చెప్పారు. దాడులు చేస్తూ మా పార్టీ కార్యకర్తల నాయకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. మెదక్, రామయంపేట ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని కోరారు. వీరి రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగా.నరేందర్, లింసన్పల్లి మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి,నాయకులు స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.





## ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి : సిఐటియు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మహేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శివ్వంపేట మండలం శభాష్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భాగ్యనగర్ కాపర్ కంపెనీ ఎదుట కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల సమ్మె హక్కుసంఘం ఏర్పాటు, కనీస వేతనాల హక్కులు దెబ్బతింటున్నాయని విమర్శించారు. అలాగే పని గంటలు పెరిగి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతోందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడం, రైతులకు నష్టకరమైన విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులు తీసుకురావడం,ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో పాటు ధరల పెరుగుదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పరిశ్రమల్లో కనీస వేతనాలు,ఈఎస్ఐ,పీఎఫ్ అమలు చేయని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా లేబర్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాజు,సీఐటీయూ నాయకులు షౌకత్,ఎన్పీఆర్‌డీ సంఘం నాయకురాలు దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుకా ఎల్లమ్మకు బోనాలు









## అమ్మా దీవించు తల్లి ఆకట్టుకున్న మహిళల కోలాటం

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) పిబ్రవరి 10: కౌండిన్యుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుకా మాత (ఎల్లమ్మ) ఆశీస్సులు ఎల్లప్పుడు కలిగి ఉండాలని మంగళవారం మెదక్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో 32 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు అనుగుణంగా ఆధ్యాత్మిక చింతనతోనే పసుపు కుంకుమలతో అందంగా అలంకరించిన బోనాలను తయారు చేసి మహిళలు నూతన వస్త్రాలు దరించిన నెత్తిన పెట్టుకుని ప్రధాన వీదుల గుండా ఊరేగించారు. ఈబోనాలు ఉరేగింపులో మహిళల కోలాటం అందరిని ఆకట్టుకుంది, పోతరాజుల,శివ సత్తుల విన్యాసాలు, యువకుల నృత్యాలు. శివసత్తుల పూనకాలు డబ్బు వాయిద్యాల మధ్య మరియు డిజే సౌండ్ తో పుర వీదుల గుండా తరులుతు యువకుల కేరింతల మద్య అంగరంగ వైభవంగా బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు మంగ రమేష్ గౌడ్,ఆలయ చైర్మన్ విద్యాదర్ గౌడ్, మాజీ ఆలయ చైర్మన్ కొండన్ సురేందర్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, మదూరి కృష్ణ గౌడ్, ఆరేళ్ళ జనార్ధన్ గౌడ్, మంగ అశోక్ గౌడ్,నర్సింలు గౌడ్ ,యాదగిరి గౌడ్, విద్యాదర్ గౌడ్, ముత్యంగౌడ్, మంగ నారాగౌడ్, మంగ శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణగౌడ్,మంగ నాగభూషణం గౌడ్, నాగరాజు గౌడ్, రామ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేష్ గౌడ్, తదితరులు గౌడ సంఘం సభ్యులు, మహిళలు భారి ఎత్తున పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి






## బందోబస్తుపై సిబ్బందికి దిశానిర్దేశం తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్..!

నర్సాపూర్, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి) పట్టణ కేంద్రంలో జరిగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలన దృశ్య పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి క్షేత్రస్థాయిలో ఉండాల్సిన అవగాహనపై మంగళవారం నర్సాపూర్ సమీపంలోని బి.వి.ఆర్.ఐ. కళాశాలలో ప్రత్యేక శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద అనుసరించాల్సిన భద్రతా వ్యూహాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు స్పందించే తీరుపై లోతుగా వివరించారు. ఎన్నికల విధుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ అదనపు బలగాలతో నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా సిబ్బంది కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, పోలీస్ అధికారులు, బందోబస్తుకు కేటాయించిన సిబ్బంది పాల్గొన్నారు.